## 2. ఆశ్చర్యమైన ప్రేమ

ప : ఆశ్చర్యమైన ప్రేమ అది అంతము లేని ప్రేమా
దేవుని ప్రేమ క్రీస్తు యేసుని ప్రేమ

అ.ప. : ఆహా అద్భుత ప్రేమ ఆశ్చర్య ప్రేమ యేసు ప్రేమ

1. మహిమను వీడిన ప్రేమ మనిషిని చేరిన ప్రేమ
మరణమై లేచిన ప్రేమ - మార్పును ఇచ్చిన ప్రేమ
నాకు మార్పును యిచ్చిన ప్రేమ

2. బాధ్యతయైన ప్రేమ - భయమును బాపిన ప్రేమ
భారముల్ తీర్చిన ప్రేమ - భద్రత నిచ్చిన ప్రేమ
నాకు భద్రత నిచ్చిన ప్రేమ

3. మధురమైనది ప్రేమ - మరువలేనిది ప్రేమ
మార్గమై నడిచిన ప్రేమ - మహిమలో చేర్చును ప్రేమ
నన్ను మహిమకు చేర్చును ప్రేమ

## 3. నే పాడగలనా

ప : నే పాడగలనా - నాపై నీ ప్రేమ ఎంతో
నే వర్ణింపగలనా - నాపై నీ కృప ఎంతో
యేసయ్య నీ ప్రేమ ఎంతో అందదయ్య నా మదికి
యేసయ్య నీ కృప ఎంతో అందదయ్య నా మదికి ॥నే॥

చ: విరిగి దానిని నలిగిన దానిని ఎవ్వరు ప్రేమించరిలలో ॥2॥
భక్తిహీనులను శక్తిహీనులను ఆదరించే నీ కృప ॥2॥
యేసయ్య నీ ప్రేమ ఎంతో అందదయ్య నా మదికి
యేసయ్య నీ కృప ఎంతో అందదయ్య నా మదికి ॥నే॥

చ : జన్మతహః పాపిగా నీ ఆజ్ఞలను నే అతిక్రమించినాను ॥2॥
మరణ పాత్రునిగా నన్ను నీవు ఎంచక
నా సిలువను నీవు మోసితివా
యేసయ్య నీ ప్రేమ ఎంతో అందదయ్య నా మదికి
యేసయ్య నీ కృప ఎంతో అందదయ్య నా మదికి ॥నే॥

## 4. శాంతిదాయకా

రచన & సర్వకల్పన : అపొ॥ కే.ఆర్. డేవిడ్ అయ్యగారు

ప॥ శాంతి దాయక యేసు - శాంతి దాయక
శాంతి దాయకా శాంతి దాయక యేసు ॥శాంతి॥

1. శక్తిహీనులకు శక్తినిచ్చు - భక్తజనుల పోషకుండా
ముక్తినిచ్చు మహిమ దేవ
భక్తపాలక యేసు - భక్తపాలక యేసు ॥శాంతి॥

2. శరణు గోరిన వారి రక్షకా - మరణమును ఎడబాసినావా
కరుణమూర్తి వరములిమ్మా
నిరుపమ వరగురు యేసు-నిరుపమ వరగురు యేసు॥శాంతి॥

3. సర్వశక్తియు ధరణికి దాత - సర్వవ్యాపియు ప్రాణనాథా
ఉర్విపాలక శ్రీ గురుదేవ
సర్వజీవుల దేవ - సర్వజీవుల బ్రోవ ॥శాంతి॥

4. పిత్రపుత్ర శుద్ధాత్మ నీకే - స్తోత్రగీతము పాడెదము
పాత్రమౌ నీ ప్రేమ నామము
గాత్రము స్నుతియింప - ధాత్రిని ధరియింప ॥శాంతి॥

## 5. యెహోవా దేవునికి

ప : యెహోవా దేవునికి అసాధ్యమైనది ఏదైనా కలదా ॥2॥
ప్రియుడా ఆయనకు సమస్తము సాధ్యమే ॥2॥

అ.ప.: హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

చ : నీ ప్రజలైన ఇశ్రాయేలీయులను ఎర్ర సముద్రములో
ఆరిన నేలను నడిపించితివే ॥2॥
అద్దరికి చేర్చితివి మమ్ము కూడా
శ్రమల సంద్రము నుండి దాటించితివే

అ.ప.: హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

చ : అన్నార్తులకు ఆరణ్య యాత్రలో మన్నాను
ఆహారముగా ఇచ్చితివే ॥2॥
అద్దరికి చేర్చితివి మమ్ము కూడా
జీవితయాత్రలో పోషించితివే

## 6. ప్రార్థన వినుమా

ప : ప్రార్థన వినుమా పావనమూర్తి
ప్రేమతో వినుమా కరుణమూర్తి

1. పరమ దేవుడవు నీవు ఘోర పాపిని నేను
మహిమ దేవుడవు నీవు మట్టి పాత్రను నేను
పాపము కలుగుట దేహం
మహిమతో నింపుము తండ్రి

2. సుగుణ సంపన్నుడవు నీవు శృతి తప్పిన నేను
కరుణ సంపన్నుడవు నీవు కఠినాత్ముడను నేను
క్షేమతో వేడుచున్నాను
నన్ను నీ కరుణతో నింపుము

3. విశ్వాత గలవాడవు నీవు అవిశ్వాసిని నేను
నీతిమంతుడవు నీవు అవినీతి మంతున్ని నేను
విశ్వనాథుడ వేడుచున్నాను
విజేయునిగా చేయు మా దేవా!

## 7. కృపా కృపా

కృపా కృపా శాశ్వత కృపా
కృపా కృపా నా యేసుని కృపా
హల్లేలూయా కృపామయుడా స్తుతిస్తోత్రములు -
ఘనదేవా..కృపా..శాశ్వత కృపా..ఇది నా యేసుని కృపా

1) గర్భములో పడినప్పుడే నీ కన్ను నన్ను చూచే
తల్లి ఒడిలో పరుండినప్పుడే నీ చేయి నన్ను తాకే॥2॥
ఆహా ఏమి అద్భుత ప్రేమ కృపామయుడా నిన్ను ఆరాధించెద
ఏమి అద్భుతప్రేమ కృపామయుడా ఆరాధించెద॥2॥

2) పాపంలో నేనున్నప్పుడే నా గాయములు నీవు పొందితివే
గతి లేక నేనున్నప్పుడే నా రోగములు నీవు సహించితివే
ఏమి అద్భుత ప్రేమ ఆదరణకర్త ఆరాధించెద

3) దారి తప్పి నేనున్నప్పుడు నాకు మార్గమైతివే
దారికానక నేనున్నప్పుడు నాకు గమ్యమైతివే
ఏమి అద్భుత ప్రేమ నిరీక్షణకర్త ఆరాధించెద

## 8. ఆరాధింతును

ఆరాధింతును ఆత్మస్వరూపుడా
అనుదినము స్తుతింతు ఆత్మనాథుడా
యేసయ్య...ఆ...ఆ...యేసయ్య

1. అబ్రాహాము నిన్ను మ్రొక్కి ఇస్సాకును అర్పించెను
ఇస్సాకు బలిపీఠముపై (2)
విధేయుడై తలవంచెను (2)
యేసయ్య...ఆ...ఆ...యేసయ్య

2. యాకోబు నినుచూచి యోసేపును పంపించెను
ఐగుప్తు నుండి ఇశ్రాయేలై (2)
మహా సైన్యమై తిరిగొచ్చెను (2)
యేసయ్య...ఆ...ఆ...యేసయ్య

## 9. నన్ను ప్రేమించుటకు

నన్ను ప్రేమించుటకు ఏదైనా కారణం కలదా
కలువరి నాధుడా కరుణా సంపన్నుడా

1) తల్లి గర్భము నుండి పుట్టిన నాటి నుండి పాపిని
ప్రతి పాపమును చూచి చేసి చెడి పతనమైతిని
పావనుడా నీ పవిత్ర రక్తములో కడిగి -
రక్షించినావు దేవా

2) శాప ఫలితం వలన రోగినై రోదిస్తుండగా
ప్రతి రాత్రి కన్నీరే అన్నపానములు కాగా
సిలువలో పొందిన గాయముల వలన -
స్వస్థతనిచ్చావు దేవా

3) ఎన్నికలేని నన్ను నీ సేవకై ఎన్నుకొంటివి
ఎనలేని ఘనతను నిచ్చి నన్ను ఆశీర్వదించితివి
సిలువలో నా దరిద్రతను తీసి నీ ధనము-
నాకు యిచ్చావు

## 10. సాగిపోదును

సాగిపోదును గమ్యం చేరుదును
యేసు నాతో ఉన్నందుకు నడిపించుచున్నందుకు
హల్లెలూయా స్తుతి స్తోత్రము
ప్రభు యేసుకే మహిమ స్తోత్రము

1. పగలు మేఘ స్తంభములో ఉండి
రాత్రి అగ్ని స్తంభములో ఉండి
ఇశ్రాయేలీయులను కానాను దేశానికి -
నడిపించెను ॥సాగి॥

2. గాఢాంధకార లోయలైన
అగాధ జలమార్గమైన
నా యేసు నాతో ఉన్నందున నే భయపడను॥సాగి॥

3. వ్యాధిబాధ ఇబ్బందులొచ్చిన
కరువు నష్ట కష్టములొచ్చిన
నా యేసు నాతో ఉన్నందున దిగులొందను ॥సాగి॥

## 11. యవ్వనులము

యవ్వనులం క్రీస్తేసుని చేతిలో సైనికులం
బలవంతుని చేతిలో బాణములం వంటివారం

అ.ప. : యేసు రక్తమే జయం -
క్రీస్తు అభిషేకమే జయం

1. యేసు రక్షణను శిరస్త్రాణముగా -
ధరించుకొనియున్నాం
యేసు రక్త ప్రోక్షణలో దాచబడియున్నాము

అ.ప. : యేసు రక్తమే జయం -
క్రీస్తు అభిషేకమే జయం

2. యేసు వాక్యమును ఆత్మ ఖడ్గముగా -
ధరించుకొనియున్నాం
యేసు సత్యమును నడుము కట్టుకొనియున్నాము

అ.ప. : యేసు రక్తమే జయం -
క్రీస్తు అభిషేకమే జయం

## 12. ఓ ప్రభువా

ప : ఓ ప్రభువా ప్రార్థన వినుమ
ఓ ప్రభువా మా మోర వినుమ
శోధనలో, వేదనలో, బాధలలో మా మోర వినుమా
అ.ప.: హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥2॥
ప : ఓ ప్రభువా ప్రార్థన వినుమ
ఓ ప్రభువా మా మోర వినుమ
శోధనలో, వేదనలో, బాధలలో మా మోర వినుమా
అ.ప.: హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥2॥
చ : మోషే ప్రార్థించగా మన్నా కురిపించినావు॥2॥
మారా నీళ్ళను మధురముగా ॥2॥ మార్చినావు
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా॥2॥ ॥ఓప్రభు॥
చ : హన్న ప్రార్థించగా నిందను తొలగించినావు ॥2॥
సమూయేలు ప్రార్థించగా ॥2॥ నీ ప్రజలను కాచినావు
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా॥2॥ ॥ఓప్రభు॥
చ :సంఘము ప్రార్థించగా పేతురును విడిపించినావు ॥2॥
పౌలు సీలలు ప్రార్థించగా ॥2॥ చెరసాలా బ్రద్ధలాయే
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా॥2॥ ॥ఓప్రభు॥

## 13. యేసుని సిలువ

యేసుని సిలువ - పాపికి విలువ
రక్షణ పొంద - సిలువను చేరవా
ఓ మానవా చూడవా - ఆ సిలువపై యేసును

1. నీ రక్షణకై యేసు మోసెను భారమైన సిలువ
నీ పాపముకై యేసు చిందించెను పవిత్ర రక్తమును
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

2. నీ రోగములకై యేసు పొందెను సిలువలో గాయముల్
నీ స్వస్థతకై యేసు సహించెను కఠిన సిలువను
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

3. నీ రక్షణకై యేసు వెనుక మోయవలె సిలువను
నిత్యజీవముకై సిలువలో జయించుము శ్రమలను
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

## 14. సర్వోన్నతమైన

సర్వోన్నతమైన స్థలములలో దేవునికే మహిమ
ఆయన కిష్టులైన వారికి సమాధానమని
హోసన్న హల్లెలూయా ॥2॥
పరలోక దూతలు దేవుని స్తోత్రములు చేసిరి
హోసన్న హల్లెలూయా ॥3॥ ॥సర్వోన్న॥

1. దావీదు పట్టణమందు రక్షకుడు మన కొరకు పుట్టెను
గొర్రెల కాపరులు స్తోత్రించిరి పశులశాలలో ॥2॥
నీ పాపపు బ్రతుకులో యేసు జన్మిస్తే - అదే నిజ క్రిస్మస్ ॥హోసన్న॥

2. యెరుషలేము దేవాలయమునకు మరియ దంపతులు వెళ్లగా
ఆత్మవశుడైన సుమెయోను స్తుతియించగా
పరిశుద్ధాత్మతో పాడి స్తుతియించి ఆరాధించెదం ఈ క్రిస్మస్

3. నిత్యము మందిరములో పట్టుదలతో ప్రార్థించె అన్నా
నిత్యానందంతో కొనియాడెను - బాలయేసుని
ఈ నిరీక్షణతో - స్తుతియించవా - సాగిలపడి యేసుని

4. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి విమోచించెను
మన శత్రువు నుండి తప్పించి మనలను రక్షించెను
నీ బాధల బ్రతుకులో - యేసు జన్మిస్తే - ఇదియే సంతస క్రిస్మస్

## 15. వెలసింది గగనాన

వెలిసింది గగనాన ఓ వింత తార
నిలిచింది పశుశాలపై ఆ వింత తార
తెలిపింది యేసుక్రీస్తు యేతించె ఈ ధర
మనుజాతికే దొరికెను మార్గము పరమును చేర
Happy Christmas Merry Christmas Happy Christmas

1. చీకటిలో మరణంధకారములో ఉన్న వారికై -
నీతి సూర్యుడు ఉదయించె
ఆ నీతి సూర్యుడు నీలో ఉదయిస్తే -
నీ చీకటంతయు నవ్వులమయం
ఆ దివ్యజ్యోతి నీలో ఉదయిస్తే -
నీ పాపమంతయు అవ్వును దూరం ॥Ha॥

2. ఆ తూర్పు జ్ఞానులు ఆ గొర్రెల కాపరులు
పరిశోధన మాని పరిశుద్ధుని చేరిరి
విలువైన కానుకలు అర్పించి యేసుకు -
ఆ రారాజును కీర్తించి పొగడిరి
హృదయమనే కానుక యేసుకు అర్పిస్తే -
ఆయన నీలోక ఉదయిస్తాడు

## 16. ఆశ్చర్యకరుడా

ప: ఆశ్చర్యకరుడా మా యేసు క్రీస్తు

అ.ప. : అద్భుతములు చేయువాడా మా మహా దేవుడా

1. మానవ పాపము బహుభారము మహా ఘోరం
యేసు చిందించిన రక్తం మహా ప్రాయశ్చిత్తం
ఇట్టి కార్యం చేసిన నీవు ఆశ్చర్యకరుడవు -
అద్భుత దేవుడవు

2. మానవ రోగము మరణకరం బహు శాపకరం
యేసు పొందిన గాయములు మహా ఔషధము
ఇట్టి కార్యం చేసిన నీవు ఆశ్చర్యకరుడవు -
అద్భుత దేవుడవు

3. పర్వతములు తొలగినను మెట్టలు తత్తరిల్లిన
యేసు కృప అంతం వరకు విడువక నడిపించును

4. సాతాను శోధనలధికమైన సాగి వెళ్లెదను
నరులంత నన్ను విడిచినను నీవు నాతో నుందువు

## 17. జీవంలోనికి రా...

ప : జీవంలోనికి రా -
యేసు మార్గములోనికి రా
జీవంలోనికి రా -
యేసు సత్యములోనికి రా

అ.ప. యేసే మార్గము - యేసే సత్యము
యేసే జీవము - యేసే దైవము

1. పలువిధ మతములు మోక్ష మార్గములు కావు (2)
పరిశుద్ధ ప్రభువు తానే మార్గం అని చెప్పెను (2)

2. కలువరి మరణం - పాపహరణం నిచ్చు (2)
పరిశుద్ధ ప్రభువు తానే సత్యం అని చెప్పెను (2)

3. సిలువలో యాగం పాప ఋణమును తీర్చె (2)
పరిశుద్ధ ప్రభువు తానే జీవం అని చెప్పెను (2)

## 18. యెహోవా నా బలమా

ప: యెహోవా నా బలమా నేను నిన్ను ప్రేమించుచున్నాను
ఎలోహిమ్ బలమైన దేవా నేను నిన్ను స్తుతించుచున్నాను
అ.ప. నా శైలము నీవే నా కోట కేడెము నీవే
నా దుర్గము నీవే నా ఆశ్రయం నీవే

1) తల్లి గర్భంలో రూపించినవాడా -
చనుపాలతో నను పెంచినవాడా ॥2॥
పాప గర్భములో(లోకంలో) చెడియుండగా
చెంతచేరి రక్షించినవాడా ॥3॥

2) శత్రు సైన్యములు నను -
తరుముచుండగా నీ శక్తితో నన్ను
విడిపించినవాడా ॥2॥
భక్తిహీనులు నను చుట్టుకొనగా-
చెంతచేరి కాచినవాడా ॥3॥

3) మరణపు ఉరులు నన్ను ఆవరింపగా-
అభయంతో నన్ను ఆదరించావా
పాతాళపు పాశములు నను అరికట్టగా-
నా ప్రార్ధనలు ఆలకించినవాడా ॥3॥

## 19. దినదయాళుడా

ప. : దీన దయాళుడు దీనుల బ్రోవగా
దిగిరా గగనము నుండి......యేసా

అ.ప.: హల్లెలూయా....హల్లెలూయా....హల్లెలూయా....

1. దారితప్పి ద్రోహులైన మమ్ము నీవు ఆ..ఆ..ఆ..
దరికి చేరి అద్దరికి చేర్చగా దిగిరావా

2. వ్యాధిరోగ బాధల నుండి పైకి లేపవా ఆ..ఆ..ఆ..
మరణమొందితివి స్వస్థత నివ్వగా దిగిరావా

3. ఎండిన భూమి వలెనే ఉండగా కనికరించవా ఆ..ఆ..ఆ..
ఆత్మను వర్షముగా నాపై కురిపించగా దిగిరావా

## 20. హితవత్సరం

ప : హితవత్సరం ప్రకటించెదం
ప్రభు యేసుని ఘనపరచెదం
సంతోషం సాక్ష్యమిచ్చెదం -
ఆనందంతో ఆరాధించెదం

1. ఆశ్చర్యకరుడవు ఆత్మాభిషేకాన్ని ఇచ్చావు
అద్భుతకరుడవు ఆత్మల భారము నిచ్చావు

2. ఆలోచకర్తవు అవకాశాలెన్నో ఇచ్చావు
ఆత్మ దీపము నీవై ఆరిన దివిటీలు వెలిగించావు

3. బలమైన దేవుడవు మా భారములను దించావు
బండగా కొండగా సదా అండగా నిలిచావు

4. నిత్యుడగు తండ్రిగా నిత్యశాంతిని ఇచ్చావు
నిరీక్షణకర్తవుగా నిత్యానందము నిచ్చావు

## 21. నా పైకి

నా పైకి దిగిరమ్మయ్య-పరిశుద్ధాత్మతో నన్ను నింపయ్య
తైలాభిషేకమా - క్రీస్తు అభిషేకమా

1) అహరోను తలపై -మోషే తైలము పోయగా
ప్రధాన యాజకునిగా - నిన్ను సేవించగా
అట్టి అభిషేక తైలము నాపై పోయుమా
నిన్ను సేవించ యాజకునిగా చేయుమా॥నాపైన॥

2) దావీదు తలపై సమూయేలు తైలము పోయగా
బలమైన రాజై శత్రువులను జయించగా
అట్టి అభిషేక తైలము నాపై పోయుమా
సాతాను శక్తులను జయించే రాజుగా చేయుమా

3) సొలొమోను తలపై సాదోకు తైలము పోయగా
మహా జ్ఞానియై ఆలయాన్ని నిర్మించగా
అట్టి అభిషేక తైలము నాపై పోయుమా
సంఘాన్ని నిర్మించే జ్ఞానము దయ చేయుమా

4) ఏలియా అభిషేకం ఎలిషా పైకి దిగిరాగా
రెట్టింపు ఆత్మతో అద్భుతములు చేయగా
అట్టి రెట్టింపు ఆత్మతో నన్ను నింపుమా
నీకై బలమైన కార్యములు చేయించుమా

## 22. కన్నులెత్తి

ప : కన్నులెత్తి చూడవా క్రైస్తవా ఆత్మల పంటను
పనివారి కొరకు ప్రభుని వేడుమా -
పనిచేయుటకు సమర్పించుమా

1. కోతెంతో విస్తారంగా ఉండగా -
కోసేవారు కరువు కాగా
కోత నేల రాలుచుండగా (2)
కన్నీటితో ప్రభుని వేడుమా

2. సూచనలెన్నో జరుగుచుండగా -
యేసు రాజు వచ్చుచుండగా
సంఘమా మేలుకొనుమా (2)
కోతకోయు వారిని పంపుమా

## 23. సుందర రక్షకుడా

ప. : సుందర రక్షకుడా సుగుణాల సాగరుడా
స్తుతులందు కొనుమా నీ దీవెనలియుమా
అ.ప.: హల్లెలూయా....హల్లెలూయా....హల్లెలూయా....

1. నీవులేని నా జీవితం నీరులేని ఏడారి
నీ వున్న నా జీవితం జీవజల ఊటయేగా
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడే

2. నీవులేని నా జీవితం పాపాంధకారమేగా
నీవున్న నా జీవితం జీవపు వెలుగుయేగా
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడా

3. నీవులేని విశ్వాసము ఇల మృతమైనదియేగా
నీవున్న నా భక్తి ముక్తికి సోపానమేగా
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడా

4. నీ ఆత్మలేని నా బ్రతుకు దినం దినం ఒటమేగా
నీ ఆత్మ ఉన్న నా బ్రతుకు ఆత్మ ఫలపు పంటేగా ॥నీ॥

## 24. నా ప్రాణమా

సీయోను జనులారా పరలోక వాసులారా
జయగీతమెత్తి పాడుడి దేవదేవుని స్తుతించుడి ॥2॥
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1. నీ ప్రజలు దాటిరి ఎర్రసముద్రమును
శత్రు సైన్యములు ఆ సంద్రములో మునిగిరి ॥హల్లె॥

2. పగటి మేఘ స్తంభములో ఉండి వారిని నడిపించి
రాత్రి అగ్ని స్తంభములో వారిని కాచితివి

3. మారా నీళ్ళను మధురముగా మార్చితివి
మన్నాను కురిపించి ఆకలి తీర్చితివి

4. కన్నీటి లోయలో కృపను చూపించితివి
కనాను దేశముకు కన్యకగా చేసితివి2

## 25. నా పైకి

నాప్రాణమా నా అంతరంగమా
యెహోవా చేసిన మేలులను
మరువక సన్నుతించుమా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1) గాఢంధకారపు పాప లోయలో
పడిచెడినే తిరుగుచుండగా
నీ కృపలో రక్షించితివి
నీ సిలువ రక్తములో కడిగి-పరిశుద్ధ పరచితివి

2) పలువిధ రోగపు బాధ శ్రమలలో
సుడివడి నే తిరుగుచుండగా
చెంత చేర్చుకొని ఆదుకొంటివి
నీ సిలువ గాయములో నన్ను స్వస్థపరచితివి

3) విశ్వాస యాత్రలో బలహీనుడనై
దారితప్పినే అలసియుండగా
నా దరి చేరి అద్దరికి చేర్చితివి
నీ పరిశుద్ధాత్మలో నన్ను నింపి బలపరచితివి

## 26. ఆశ్చర్యకరుడు

ప: ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడా
నిత్యుడగు తండ్రి సమాధాన అధిపతి మనకై జన్మించెన్
విష్ యు హ్యాపీ క్రిస్మస్ మెర్రి మెర్రి క్రిస్మస్
హోసన్న హల్లెలూయా క్రిస్మస్ బాలునికి

1. ధరపై ఎన్నో ఆశ్చర్య కార్యములు చేయుటకు
దరిద్రుల దరిచేరి ధనవంతులుగా చేయుటకు
దొంగలనుమార్చి దయచూపినావు
ధవళ వస్త్రములు ధరింపజేసి ధన్యుని చేసావు॥విష్ యు॥

2. బలమైన దేవునిగా బందీలను విడిపించుటకు
బరువులను దించి భారములను తీర్చుటకు
భక్తిహీనులను భక్తులుగా చేయుటకు
బలహీన రోగులకు స్వస్థత నిచ్చుటకు

3. నిత్యుడగు తండ్రిగా నిరీక్షణను ఇచ్చుటకు
నీతి న్యాయములు నేర్పి నన్ను నీవు నడిపించుటకు
నీ నిత్య మార్గములో శాంతినిచ్చుటకు
నీతో నిరతం జీవించుటకు నిత్య జీవమియ్య అరుదెంచినావు ॥విష్ యు॥

## 27. స్తుతిగానము

స్తుతి గానము చేయుదము ప్రభుయేసుని
స్తోత్రించి పాడెదము ఘన యేసుని
హల్లేలూయా హల్లేలూయా

1) గత కాలమంతా కాచితివి కనుపాపవలె
గతి మార్చితివి - కన్న తండ్రివలె
గూఢమైన నీ గాఢ ప్రేమకై స్తుతించెద నీ బిడ్డవలె

2) నీ రక్తమంతా కార్చితివి నా రక్షకుడవైతివి
పలు గాయములు పొంది నా వైద్యుడవైతివి
రక్షణ పాత్రను చేత బూని స్తుతించెద విశ్వాసివలె

3) రాజ్యమేల రానైయున్నావు రాజులరాజుగా
రాజులైన యాజకులుగా మమ్మును చేసితివి
రానైయున్న ఓయేసు రాజా స్తుతించెదను రాజువలె

## 28. కలువరి సిలువలో

కలువరి సిలువలో యేసు చిందించిన అమూల్య రక్తములో
కలుషములు కడుగుకొన నాధుని వేడుమా
కలువరి నాధుని వేడుమా-కలువరి నాధుని చేరుమా

1) మానవ పాపం బహు భయంకరం
మహాదేవుని కృప సిలువలో అపారం
కలుషములు కడుగుకొన నాధుని వేడుమా ॥2॥
కలువరి నాధుని వేడుమా-కలువరి నాధుని చేరుమా

2) మానవ రోగము బహు శాపకరం
యేసు సిలువ గాయములలో స్వస్థత ఖాయం
కలుషములు కడుగుకొన నాధుని వేడుమా ॥2॥
కలువరి నాధుని వేడుమా-కలువరి నాధుని చేరుమా

3) మానవ బ్రతుకు శ్రమలమయం
యేసు సిలువలోయాగం సమృద్ధిజీవం
కలుషములు కడుగుకొన నాధుని వేడుమా ॥2॥
కలువరి నాధుని వేడుమా-కలువరి నాధుని చేరుమా

## 29. ఆకాశం భూమి

ఆకాశము భూమి మార్పు చెందినా గతించిపోయినా
దేవా నీ నామము మారనే మారదు-నీ ప్రేమ మారదు
ఆహా హల్లెలూయ- ఆహా హల్లెలూయా

1) ఆదిలో వాక్యమై - భూమ్యాకాశములకు కర్తవైతివి
సూర్య చంద్రులకు వెలుగువై పరమవెలుగైతివి

2) నరునికి రూపునిచ్చి నరకమును తప్పించుటకై మరణమైతివి
దేహాన్ని దేవాలయముగా మార్చి నీవు దేవుడావైతివి నాకు దైవమైతివి

3) రక్షణకై రక్తము కార్చి-పాపాన్ని శుద్ధిచేసి ప్రభుడవైతివి
పరమును చేర్చుటకు ఆత్మను యిచ్చి సంచకరువైతివి ॥2॥

## 30. దేవా నీ దివ్య

ప. : దేవా నీ దివ్య వాక్యము నాకు ఎంతో ముఖ్యము
నా జిహ్వకు మధురం నా ఈ జీవితానికి గమ్యం

1. సృష్టిని చేశావు నీ నోటి వాక్కుతో
ఆకాశములను నీ మహిమతో కప్పినావు
నీ పోలికలో పరిపాలకులుగా నరులను చేశావు ॥2॥

2. పాపము చేశారు నీ వాక్కు మీరారు
ఆదాము హవ్వలు సిగ్గుతో కుమిలారు
నీ రక్తముతో నన్ను కడిగి నీవు రక్షించి నావయ్యా॥2॥

3. బంగారు కంటెను కెంపు రత్నముల కంటెను
విలువైన నీ వాక్యం విలువిచ్చే నీ వాక్యం
నా బాధలలో నెమ్మది నిచ్చెది నీ వాక్యమే గదా ॥2॥

4. మోసగాడైన యాకోబును ప్రేమించి
నీ వాక్యము నిచ్చి నూతన పరిచావు
నీ చిత్తంలో ఇశ్రాయేలుగా దీవించినావయ్యా॥2॥

## 31. నా ప్రాణ ప్రియుడా

ప. : నా ప్రాణ ప్రియుడా యేసునాధుడా
ఆరాధ్య దైవమా నీకే స్తోత్రము

అ.ప. : హల్లెలూయా....హల్లెలూయా....హల్లెలూయా....

1. నీ ప్రేమ ద్రాక్షారసముకన్నా మధురం మధురం
అనుదినం ఆ ప్రేమను నే త్రాగగా
జీవజలమై నాలో ఉప్పొంగెను

2. నీ ప్రేమ పోయబడిన (పరిమళ) తైలం, పరిమళ తైలం
అనుదినం ఆ ఆత్మను నే పొందగా
ఆత్మబలమై నన్ను ఆదరించెను

3. ఈ లోక ప్రేమల కన్న నీ ప్రేమ అపారం అపారం
నా ప్రియుడు ధవళవర్ణుడు రత్నవర్ణుడు
పదివేల మందిలో అతి కాంక్షనీయుడు

## 32. స్తుతులకు యోగ్యుడవు

ప : స్తుతులకు యోగ్యుడవు -
ఆరాధనకు అర్హుడవు ॥2॥
నీవు మాత్రమే త్రియేక దేవా మా యేసు రక్షకా ॥2॥

చ : ప్రేమించి నన్ను వెదకితివి
ప్రాణమిచ్చి నన్ను కొంటివి ॥2॥
నీవు మాత్రమే అర్హుడవు -
మా స్తుతులకు యేసయ్య ॥2॥ ॥స్తుతు॥

చ : కృపలోలికించి నన్ను కంటివి
కనికరించి నన్ను కాచితివి ॥2॥
నీవు మాత్రమే అర్హుడవు -
మా స్తుతులకు యేసయ్య ॥2॥ ॥స్తుతు॥

చ : అద్దరిచేర్చి ఆదుకొంటివి
ఆదరణకర్త నిచ్చితివి ॥2॥
నీవు మాత్రమే అర్హుడవు -
మా స్తుతులకు యేసయ్య ॥2॥ ॥స్తుతు॥


**వివరాలకు సంప్రదించండి :**

**పాస్టర్ అజుబా డేనియల్ కళ్యాణపు**